RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in

సంపుటి -13 సంచిక - 460 | 28 శుక్రవారం ఆగస్టు 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--




[redacted] ఏఐతో మానవ సమాజానికి

# భారీ ప్రమాదం పొంచి ఉంది

: బిల్ గేట్స్



ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వేగంగా విస్తరిస్తున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ అంతర్జాతీయ సమాజానికి తీవ్ర హెచ్చరికలు చేశారు. ప్రభుత్వాలు గనుక త్వరితగతిన అప్రమత్తమై నిబంధనలు తీసుకురాకపోతే మానవ సమాజానికి భారీ ప్రమాదం పొంచి ఉందని హెచ్చరించారు.గత సాంకేతిక విప్లవాలు ఉద్యోగ అవకాశాలను పెంచినప్పటికీ, ఏఐ విప్లవం మాత్రం అందుకు పూర్తి భిన్నమైనదని గేట్స్ స్పష్టం చేశారు. ఏఐ వల్ల అనేక ఉద్యోగాలు శాశ్వతంగా కనుమరుగైపోతాయని, కేవలం కొన్ని రంగాలు మాత్రమే మానవులకు ఉపాధిని ఇవ్వగలవని తెలిపారు. ఏఐ కోడింగ్ సామర్థ్యాలు తనను ఎంతగానో ఆశ్చర్యపరిచాయని, నిపుణులైన మనుషుల కంటే మెరుగ్గా పనిచేస్తున్న ఈ సాంకేతికత వల్ల సమీప భవిష్యత్తులోనే ఉపాధి రంగంలో తీవ్ర సంక్షోభం రానుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఏఐ కంపెనీలు దీనివల్ల వచ్చే ముప్పును తక్కువ చేసి చూపిస్తున్నాయని, పెట్టుబడులు తగ్గిపోతాయనే భయంతో అసలు ఆందోళనలను బహిరంగంగా అంగీకరించడం లేదని విమర్శించారు.

మనుషుల ఉపాధిని కాపాడేందుకు గేట్స్ కొన్ని సంచలనాత్మక ప్రతిపాదనలు చేశారు. ఏఐ, రోబోలను ఉపయోగిస్తూ మనుషులను ఉద్యోగాల నుంచి తొలగించే కంపెనీలపై ప్రత్యేక పన్ను (=శీఎశీ / ుశ్రీ× ఋ×) విధించాలని, ఆ ఆదాయంతో ఉద్యోగాలు కోల్పోయిన వారికి పునరావాసం కల్పించాలని సూచించారు. అలాగే కొన్ని రంగాలను కేవలం "మనుషులకు మాత్రమే పరిమితం" (ఎబఖఅ =వంవతీజవఎ) చేయాలని... ఉదాహరణకు వైద్యరంగంలో రోగికి వ్యాధి వివరాలు చెప్పడం లేదా కేర్ గివింగ్ వంటి బాధ్యతలను మనుషులే నిర్వహించేలా చట్టాలు తేవాలని ప్రతిపాదించారు.అంతేకాకుండా, జీవాస్త్రాలు లేదా కొత్త రకం రసాయన ఆయుధాలను అభివృద్ధి చేసేందుకు ఏఐని దుర్వినియోగం చేసే ప్రమాదం ఉందంటూ హెచ్చరించారు. అణు ఆయుధాలు, అంతర్జాతీయ విమానయానానికి ఉన్నట్లే ఏఐ వినియోగం, నియంత్రణ కోసం ప్రపంచవ్యాప్తంగా కఠినమైన ఒప్పందాలు, పర్యవేక్షణ సంస్థలు ఏర్పాటు కావాలని సూచించారు.

## రేపు కేటీఆర్‌కు రాఖీ కడతారా, లేదా?

### .. కవిత రిప్లయ్ ఇదే!



రేపు రాఖీ పండుగ నేపథ్యంలో తెలంగాణ రక్షణ సేన వ్యవస్థాపకురాలు కల్వకుంట్ల కవిత తన సోదరుడు, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన సోదరుడికి రాఖీ కట్టే అవకాశం మరోసారి దక్కకపోవడంపై ఆమె తీవ్ర ఆవేదన, అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆడబిడ్డగా తన ఆత్మగౌరవం దెబ్బతిన్నదని వ్యాఖ్యానించడం చర్చనీయాంశంగా మారింది.గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, రాఖీ పండుగ ప్రస్తావన రాగా కవిత భావోద్వేగానికి గురయ్యారు. "ఈసారి కేటీఆర్‌కు రాఖీ కడతారా?" అని ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు ఆమె స్పందిస్తూ, "పోయినసారి అడిగితే ఆయన ఊర్లో లేకుండా పారిపోయారు. ఈసారి అడగకుండానే ఏకంగా విదేశాలకు వెళ్లిపోయారు. ఆడబిడ్డలమైన మాకు కూడా ఆత్మగౌరవం ఉంటుంది కదా? మా ఆత్మగౌరవం చాలా తీవ్రంగా దెబ్బతింది" అని ఆవేదనతో అన్నారు. రాఖీ అంటే రక్త సంబంధమని, దాన్ని రాజకీయాలతో ముడిపెట్టకూడదని ఆమె హితవు పలికారు.

రాఖీ విషయంలో తన అసంతృప్తిని వెళ్లగక్కడంతోనే కవిత ఆగలేదు. బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావుపై సంచలన ఆరోపణలు చేశారు. హరీశ్ రావు, బీజేపీ-ఆర్ఎస్ఎస్ మద్దతుతో బీఆర్ఎస్ పార్టీని హస్తగతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. ఇందుకోసం మెదక్‌లో రహస్య సమావేశాలు కూడా నిర్వహించారని అన్నారు. "నా సోదరుడు కేటీఆర్ చాలా అమాయకుడు, అందుకే నన్ను ఒక పథకం ప్రకారం పార్టీ నుంచి బయటకు పంపించారు" అని కవిత ఆరోపించారు.బీఆర్ఎస్‌లో ప్రస్తుతం తీవ్ర అంతర్గత సంక్షోభం నడుస్తోందని, అందుకే ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని ఆమె విమర్శించారు. పార్టీలో నెలకొన్న ఈ సంక్షోభం కారణంగానే ప్రజల పక్షాన నిలబడటంలో విఫలమవుతున్నారని అన్నారు. ప్రజలు ఈ విషయాలను గమనించి, తమలాంటి వారిని ఆశీర్వదించాలని కోరారు. .

## ఆరెస్సెస్‌లోనే 'జెన్-జీ' యువత ఎక్కువ

### : బీజేపీ నేత రామ్ మాధవ్



రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆరెస్సెస్) దేశంలోనే అత్యంత శక్తిమంతమైన యువజన సంస్థ అని, 'జెన్-జీ'గా పిలుస్తున్న నేటి తరం యువత అందులోనే అత్యధిక సంఖ్యలో ఉన్నారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షుడు రామ్ మాధవ్ పేర్కొన్నారు. నేపాల్ రాజధాని ఖాట్మండులో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఈ సందర్భంగా రామ్ మాధవ్ మాట్లాడుతూ, ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద నిరసనలు తెలిపేవారే జెన్-జీ యువత కాదని, ఆ పదాన్ని ఒక వర్గానికే పరిమితం చేయకూడదని అభిప్రాయపడ్డారు. 'జెన్-జీ'గా వ్యవహరిస్తున్న యువత ఆర్ఎస్ఎస్‌తో పాటు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)లోనూ పెద్ద సంఖ్యలో ఉన్నారని ఆయన వివరించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వానికి భారతీయ జనతా యువమోర్చా ద్వారా యువత నుంచి భారీ మద్దతు లభిస్తోందని తెలిపారు."జెన్-జీ, మిలీనియల్స్, జెన్ ఆల్ఫా వంటి కొత్త పదజాలంతో మన యువతను ఎంతగా విభజించాలనుకుంటున్నారు?" అని ఆయన ప్రశ్నించారు. ఈ తరహా లేబుల్స్ వాడకంపై అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు.గత నెల ఢిల్లీలో జరిగిన యువత నిరసనల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం వారి సమస్యలను వెంటనే పరిష్కరించిందని, ఆ నిరసనల లక్ష్యం నెరవేరిందని చెప్పారు. ఆ నిరసనల్లో జెన్-జీ కాని ఇతర వర్గాలు కూడా పాల్గొన్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. అయితే, నేపాల్‌లోని యువత ఉద్యమాలతో భారత్‌లోని పరిస్థితులను పోల్చడానికి ఆయన నిరాకరించారు. అది పూర్తిగా నేపాల్ అంతర్గత వ్యవహారమని, దానిపై బయటివారు వ్యాఖ్యానించడం సరికాదని రామ్ మాధవ్ స్పష్టం చేశారు.

## పార్లమెంట్‌ను నవ్వులపాలు చేస్తున్నారు

### : డీలిమిటేషన్, 'ఒకే దేశం-ఒకే ఎన్నికల'పై చిదంబరం ధ్వజం



పార్లమెంట్ పనితీరు, కేంద్ర ప్రభుత్వ ప్రతిపాదనలపై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, రాజ్యసభ సభ్యుడు చిదంబరం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. వర్షాకాల సమావేశాల్లో సరైన చర్చలు లేకుండానే బిల్లులను ఆమోదించుకున్నారని ఆయన ఆరోపించారు. రోజురోజుకూ పార్లమెంట్‌ను గేలి చేస్తూ, నవ్వులపాలు చేస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమిళనాడు అసెంబ్లీలో జరుగుతున్న చర్చలను చూస్తుంటే.. ఎంపీగా ఉండటం కన్నా ఎమ్మెల్యేగా ఉండటమే మేలనిపిస్తోందని వ్యాఖ్యానించారు. తమిళనాడు అసెంబ్లీలో అర్థవంతమైన చర్చలు జరుగుతున్నాయని గుర్తుచేశారు.విదేశీ విరాళాల నియంత్రణ చట్టం (ఖీజ=ూా) సవరణలను ప్రస్తావిస్తూ కేంద్రంపై ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. సామాజిక సేవ చేసే క్రైస్తవ, ముస్లిం సంస్థలను లక్ష్యంగా చేసుకుని... వారి నిధులు, ఆస్తులను లాక్కునేందుకే ఈ చట్ట సవరణను తీసుకొస్తున్నారని విమర్శించారు. ఒక ప్రభుత్వం ఈ రకంగా ప్రజల లేదా సంస్థల ఆస్తులను దోచుకోకూడదని, ఇది అత్యంత దారుణమైన చట్టాలలో ఒకటిగా నిలుస్తుందని మండిపడ్డారు.అలాగే జనాభా ఆధారిత నియోజకవర్గాల పునర్విభజన (డీలిమిటేషన్) వల్ల దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, లోక్‌సభలో ప్రాతినిధ్యం తగ్గిపోయే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ అన్యాయమైన చర్యను దక్షిణాది రాష్ట్రాల పార్టీలతో పాటు ఉత్తరప్రదేశ్, బీహార్ పార్టీలు కూడా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. 'ఒకే దేశం - ఒకే ఎన్నికలు' ప్రతిపాదన భారత రాజ్యాంగ సమాఖ్య వ్యవస్థకు విరుద్ధమని, ఇది ప్రస్తుతం ఉన్న ఎన్నికల విధానాన్ని పూర్తిగా చిన్నభిన్నం చేస్తుందని వ్యాఖ్యానించారు.

భారత ప్రజాస్వామ్యం ప్రత్యేకం..

# వంగింది తప్ప విరగలేదు

: శశిథరూర్



భారత ప్రజాస్వామ్యం విశిష్టతను కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ కొనియాడారు. పొరుగు దేశాల్లో యువత చేపట్టిన నిరసనల ధాటికి ప్రభుత్వాలు, వ్యవస్థలు కుప్పకూలినప్పటికీ, భారత ప్రజాస్వామ్య వ్యవస్థ మాత్రం ఆ ఒత్తిడికి "వంగింది తప్ప విరగలేదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఖాట్మండులో జరిగిన ఓ సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.ఇటీవలి కాలంలో భారత్‌తో పాటు మయన్మార్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ వంటి ఆరు దక్షిణాసియా దేశాల్లో యువత సారథ్యంలో పెద్ద ఎత్తున నిరసనలు జరిగాయని ఆయన గుర్తుచేశారు. బంగ్లాదేశ్, శ్రీలంకలలో పాలకులు దేశం విడిచి పారిపోగా, నేపాల్‌లో ఎన్నికల ద్వారా పాలనలో మార్పు వచ్చిందని, పాకిస్థాన్‌లో సైన్యం కీలుబొమ్మ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా, మయన్మార్‌లో సైనిక తిరుగుబాటు చోటుచేసుకుందని ఆయన వివరించారు.అయితే, భారత్‌లో పరిస్థితి వీటికి భిన్నంగా ఉందని శశిథరూర్ అభిప్రాయపడ్డారు. భారత ప్రజాస్వామ్యంలో స్వీయ-సవరణ చేసుకునే యంత్రాంగం ఉందని, మారిన పరిస్థితులకు అనుగుణంగా మన వ్యవస్థ ఆశ్చర్యకరమైన వేగంతో సర్దుబాటు చేసుకుందని ఆయన పేర్కొన్నారు. యువత నిరసనల నుంచి తలెత్తిన ప్రజా ఒత్తిడి కారణంగా ఒక మంత్రి రాజీనామా చేయాల్సి రావడమే ఇందుకు నిదర్శనమని ఆయన తెలిపారు."భారత వ్యవస్థ వంగింది కానీ విరగలేదు. ఇదే అతిపెద్ద వ్యత్యాసం" అని శశిథరూర్ స్పష్టం చేశారు. ప్రజాభిప్రాయానికి అనుగుణంగా స్పందించే ఈ లక్షణమే భారత ప్రజాస్వామ్యంపై తనకు నమ్మకాన్ని కలిగిస్తోందని, ఇది మన ప్రజాస్వామ్య బలానికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

## నేపాల్ వరదల ప్రాంతాన్ని

# సురక్షితంగా దాటాం

### : డీఆర్డీఓ మాజీ చైర్మన్ సతీశ్ రెడ్డి



నేపాల్‌లో సంభవించిన ఘోర ఆకస్మిక వరదలు ప్రపంచాన్ని కుదిపేశాయి. ఈ ఘోర విపత్తుకు సంబంధించిన ఫొటోలు, వీడియోలు అందరినీ కలచివేస్తున్నాయి. మరోవైపు నేపాల్‌లో ఉన్న డీఆర్డీఓ మాజీ చైర్మన్ జి. సతీశ్‌రెడ్డి తమ క్షేమ సమాచారాన్ని వెల్లడించారు. తాము నేపాల్‌లో పూర్తి సురక్షితంగా ఉన్నామని, ప్రస్తుతం మానససరోవర్ యాత్ర నిమిత్తం ముందుకు సాగుతున్నామని ఆయన తెలిపారు. వరద ప్రభావం తీవ్రంగా ఉన్న ప్రాంతాన్ని తాము సురక్షితంగా దాటుకుని వెళ్లామని చెప్పారు.అయితే మరోవైపు నేపాల్‌ను ముంచెత్తిన ఈ ఆకస్మిక జలప్రళయం తీవ్ర విషాదాన్ని నింపింది. విపత్తు నిర్వహణ సంస్థ వెల్లడించిన అధికారిక వివరాల ప్రకారం వరదల ఉద్ధృతికి ఇప్పటివరకు 826 మంది ఆచూకీ గల్లంతయ్యారు. అంతేకాకుండా, వరద ప్రవాహంలో దాదాపు 300 మంది వరకు భారతీయులు కొట్టుకుపోయినట్లు నేపాల్ విదేశాంగ శాఖ మంత్రి శిశిర్ ఖనాల్ ప్రకటన చేశారు. ఈ దారుణ విపత్తులో మృతుల సంఖ్య ఇప్పటికే 175కి చేరుకోగా, రెస్క్యూ బృందాలు గాలింపు చర్యలను మరింత వేగవంతం చేశాయి.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# ఎప్పటికి ఏది శాశ్వతం కాదు.. మంచితనం, పేరు మాత్రమే శాశ్వతం...

## - తెలంగాణ రాష్ట్రం కోసం పరితప్పించిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి..

## - ఆయన పోరాటం ఎప్పటికి చిరస్మరణియం...

## - మెడికల్ కాలేజీకీ పెద్ది సుదర్శన్ నామకరణం చేస్తాం, వారి కాంస్య విగ్రహాన్ని నెలకోల్పుతాం...

## - ప్రతి నియోజకవర్గంలో వారి విగ్రహం పెట్టి వారిని గౌరవించుకుందాం..




**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**
తేది:27.08.2026 భూపాలపల్లి జిల్లా. ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమ నాయకుడి ఉద్యమ బాటలో అలుపెరగని పోరాటం చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి గారి సంతాప సభ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మాజీ లోక్ సభా సభ్యుడు బోయినిపల్లి వినోద్ కుమార్ గారు,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు భూపాలపల్లి, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
పెద్ది మరణించిన రోజున హరీష్ రావు గారు, కేటీఆర్ గారే కాదు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న మాజీ మంత్రులు, నాయకులు అందరూ కూడా వచ్చి అక్కడ కూర్చున్నారు. అది చూస్తుంటే ఎన్నో విషయాలు గుర్తొచ్చాయి, చాలా బాధగా అనిపించింది.
ఆ రోజు పెద్దలు మాజీ మంత్రి గారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి గారు తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన మొట్ట మొదటి ఎన్నికల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఓడిపోయినప్పుడు కేసీఆర్ గారు ఎంతో బాధపడ్డారని చెప్పారు. అయ్యో పెద్ది ఓడిపోయాడే, అయ్యో పెద్ది ఓడిపోయాడే అని కేసీఆర్ గారు అన్నారని గుర్తు చేశారు.
ఆ రోజు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు గెలిచి ఉంటే, బహుశా మంచి స్థానంలో ఉండి మంత్రిగా కూడా సేవలందించే అవకాశం వచ్చి ఉండేదేమో అని మాకు అనిపించింది. తర్వాత మేమంతా కలిసి మాట్లాడుకున్నాం. అందరూ ఎంతో ఆత్మీయంగా, మంచిగా మాట్లాడుకోవడం జరిగింది.
ఏది ఏమైనా, ఈ రోజు పార్టీ మొత్తం ఆ కుటుంబానికి అండగా నిలిచింది. కేసీఆర్ గారు స్వయంగా హాస్పిటల్‌కు రావడం, అదే విధంగా నల్లబెల్లికి వచ్చి దాదాపు అరగంట పాటు ఎంతో గంభీరమైన మౌనంతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గడపడం మనం చూశాం.అదే విధంగా హరీష్ రావు గారు, కేటీఆర్ గారు, ఇతర నాయకులందరూ కూడా వచ్చి ఒక కుటుంబ సభ్యుడికి ఏ విధంగా అండగా నిలుస్తామో, అంతకంటే ఎక్కువగా పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచిందని మనమందరం చూశాం.దానిని మనమందరం గుర్తుంచుకొని ముందుకు సాగాలి.ం
పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆశయం ఏమిటో అందరూ చక్కగా వివరించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే మనమందరం కలిసి పని చేద్దాం.ఎందుకంటే ఈ రోజు ఎవరు ఏ కర్తవ్యంలో ఉన్నారో, ఆ కర్తవ్యాన్ని వంద శాతం నిబద్ధతతో నిర్వర్తించాలి. ఆ బాధ్యతలో ఉండి ఇటు అటు వెళితే, మనకు సమంజసమైన స్థానం దక్కదు.ఈ రోజు పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి ఇంతటి ప్రజాభిమానం లభించిందంటే, ఆయన తన కమిట్‌మెంట్‌తో, నిబద్ధతతో ప్రజల కోసం పని చేశారు కాబట్టే. అందుకే ప్రజల హృదయాల్లో ఇంతటి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.
కాబట్టి మనమందరం కూడా పార్టీ కోసం నిబద్ధతతో పని చేయాలి. సుదర్శన్ రెడ్డి గారు ఎప్పుడూ ఒక మాట అనేవారు ఈసారి అనవసరంగా ఓడించింద్రు. ఆ రేవంత్ రెడ్డిని ఎట్లా ముఖ్యమంత్రిని చేసింద్రో ఏమో అర్థం కాదు. కానీ మళ్లీ మన సార్ రావాలి మళ్లీ మన సార్ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలి అని ఆయన నోటి నుంచి ఎప్పుడూ వినిపించేది.కాబట్టి రేపు మనమందరం పార్టీకి కంకణబద్ధులమై, ఒక్క తాటిపై నడిస్తే కేసీఆర్ గారి గెలుపు, మన బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవలీలగా సాధ్యమవుతుందని మీ అందరికీ మరోసారి గుర్తు చేస్తున్నాను.ఏది ఏమైనా, ఈ రోజు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మనవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తూ, ఆ కుటుంబానికి అండగా నిలుద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.
పెద్దలు వినోద్ కుమార్ గారు మరియు పిలవగానే వచ్చి, ఓపికగా మన మధ్య ఇంతసేపు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# గురునానక్ కళాశాల వద్ద ప్రమాదాల నివారణకు సూచిక స్టిక్స్ ఏర్పాటు

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**

ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని గురునానక్ ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. సాగర్ హైవేపై కళాశాల ఎదుట వాహనాల రాకపోకలు అధికంగా ఉండటంతో పాటు విద్యార్థులు, ప్రజలు రహదారి దాటే సమయంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో రోడ్డు మధ్యలో సూచిక స్టిక్స్‌ను ఏర్పాటు చేశారు. ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు పర్యవేక్షణలో ట్రాఫిక్ పోలీసులు, ఆర్అండ్‌బీ అధికారులు సమన్వయంతో ఈ ఏర్పాట్లు చేపట్టారు. రాత్రి వేళల్లోనూ వాహనదారులకు రహదారి విభజన స్పష్టంగా కనిపించేలా సూచిక స్టిక్స్‌ను అమర్చినట్లు అధికారులు తెలిపారు. దీంతో వాహనాలు ఇష్టారాజ్యంగా లేన్‌లు మార్చకుండా నియంత్రించడంతో పాటు ప్రమాదాల తీవ్రతను తగ్గించే అవకాశం ఉందన్నారు. కళాశాల పరిసరాల్లో విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ అవసరమైన మరిన్ని చర్యలు చేపడతామని ఏసీపీ కేపీవీ రాజు తెలిపారు. వాహనదారులు వేగాన్ని నియంత్రించి, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం సీఐ మహేందర్ రెడ్డి, యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్ఐలు, ఆర్అండ్‌బీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.





# సీనియర్ సిటిజన్లకు అండగా సేవా కేంద్రం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**

హైదరాబాద్: బి.ఎన్.రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని సచివాలయ నగర్‌లో మరమ్మతులు చేపట్టిన సీనియర్ సిటిజన్స్ ఫోరం భవనాన్ని తాజా మాజీ కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి గురువారం ప్రారంభించారు. సీనియర్ సిటిజన్ల కోసం ఏర్పాటు చేసిన ఈ భవనం అందుబాటులోకి రావడంతో స్థానిక వృద్ధులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొద్దు లచ్చి రెడ్డి మాట్లాడుతూ, సమాజ నిర్మాణంలో సీనియర్ సిటిజన్ల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. వృద్ధులు తమ విశ్రాంతి సమయాన్ని ఆహ్లాదకరంగా గడపడంతో పాటు, ఒకరితో ఒకరు అభిప్రాయాలు, అనుభవాలను పంచుకునేందుకు ఈ భవనం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సీనియర్ సిటిజన్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని భవనానికి అవసరమైన మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని కాలనీల అభివృద్ధికి, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు నిరంతరం కృషి చేస్తామని లచ్చి రెడ్డి స్పష్టం చేశారు. వృద్ధుల సంక్షేమానికి ప్రభుత్వం, స్థానిక సంస్థలు మరింత ప్రాధాన్యం ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. సీనియర్ సిటిజన్లకు అవసరమైన సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని తెలిపారు.
కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు బసవయ్య, కాలనీ అధ్యక్షుడు సాంబశివరావు, మాజీ అధ్యక్షులు కూర్మారావు, ప్రసాద్, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరస రాజు, ఉపాధ్యక్షుడు రవీందర్ రెడ్డి, కాలనీ ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి, కోశాధికారి శివాజీ, సంయుక్త కార్యదర్శులు కృష్ణమూర్తి, ధనుంజయ్ కుమార్, దామోదర్ రెడ్డి, సభ్యులు చంద్రశేఖర్, సత్యనారాయణ, నరసింహారెడ్డి, డి.కృష్ణ, పతంగి శ్రీధర్, సుధీర్ కుమార్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయ కరాటే ఛాంపియన్‌షిప్‌లో అనిరా ఆలివ్స్‌కు రెండు పతకాలు

హైదరాబాద్, ఆగస్టు 27:

జాతీయ స్థాయి కరాటే ఛాంపియన్‌షిప్‌లో అనిరా ఆలివ్స్ సంగేపు అద్భుత ప్రతిభ కనబరిచి రెండు పతకాలు కైవసం చేసుకుంది. అండర్-8 బాలికల విభాగంలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన అనిరా కాటా, కుమిటే విభాగాల్లో పతకాలు సాధించి సత్తా చాటింది. కాటా విభాగంలో రజత పతకం (సిల్వర్), కుమితే విభాగంలో కాంస్య పతకం (బ్రాంజ్) గెలుపొందారు. అనిరా గతంలో కూడా పలు కరాటే పోటీల్లో పాల్గొని పతకాలు సాధించింది. కరాటేతో పాటు తైక్వాండోలోనూ శిక్షణ తీసుకుంటూ గతంలో పతకాలు గెలుచుకుంది. ప్రస్తుతం కోచ్ కిరణ్ పర్యవేక్షణలో అనిరా కరాటేలో ప్రత్యేక శిక్షణ పొందుతోంది. జాతీయ స్థాయిలో రెండు పతకాలు సాధించిన అనిరాను కోచ్ కిరణ్, పలువురు క్రీడా ప్రముఖులు, కుటుంబ సభ్యులు అభినందించారు.



# రంగారెడ్డి శివాజీ సేనకు కొత్త సారథి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**
రంగారెడ్డి జిల్లా శివాజీ సేన అధ్యక్షుడిగా బొక్క బాలవర్ధన్ రెడ్డిని నియమించారు. తెలంగాణ శివాజీ సేన అధ్యక్షుడు తోట మధుకర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బాలవర్ధన్ రెడ్డికి జిల్లా అధ్యక్ష బాధ్యతలను అప్పగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో సంస్థను మరింత బలోపేతం చేస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తానని తెలిపారు. దేవాదాయ భూముల పరిరక్షణతో పాటు ఆలయాల రక్షణ, వాటి ఆస్తుల సంరక్షణకు ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. సమాజంలో కుల వివక్షకు తావులేకుండా ప్రజల్లో చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా విద్యార్థులు మాదకద్రవ్యాల బారిన పడకుండా పాఠశాలలు, కళాశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. యువతను సన్మార్గంలో నడిపించేందుకు సామాజిక కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తామన్నారు. పేదలు, అణగారిన వర్గాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని బాలవర్ధన్ రెడ్డి స్పష్టం చేశారు.



# 22-ఏ భూములపై ఆంక్షలు ఎత్తివేయాలి



**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**
ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో భూ యజమానులు ఎదుర్కొంటున్న సమస్యలపై బీఆర్ఎస్ నేత మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి (బంటి) ప్రత్యేక దృష్టి సారించారు. రాందాస్‌పల్లి, శేరిగూడ, కోహెడ, పటేల్‌గూడ తదితర ప్రాంతాలకు చెందిన పలువురు రైతులు తమ భూములు 22-ఏ జాబితాలో చేరడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆయనకు వివరించారు.భూముల క్రయవిక్రయాలు, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు నిలిచిపోవడంతో ఆస్తులపై హక్కులు వినియోగించుకోలేకపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా ప్రభుత్వ వ్యవసాయ ప్రోత్సాహకాలు అందకపోవడంతో పాటు, ఆర్థిక అవసరాల కోసం బ్యాంకులను ఆశ్రయించినప్పుడు రుణాలు పొందడంలో కూడా ఆటంకాలు ఎదురవుతున్నాయని తెలిపారు. ఈ విషయాన్ని ప్రశాంత్‌రెడ్డి బాధిత రైతులతో కలిసి మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత తన్నీరు హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. అర్హత కలిగిన వ్యక్తిగత, పట్టా భూములపై విధించిన ఆంక్షలను సమీక్షించి, న్యాయబద్ధమైన భూములను పరిమితుల నుంచి తొలగించాలని హరీష్‌రావు ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రెండు రోజుల్లోగా పరిష్కార దిశగా స్పష్టమైన నిర్ణయం రాకపోతే ఇబ్రహీంపట్నం నియోజకవర్గానికి వచ్చి బాధిత రైతులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హరీష్‌రావు హెచ్చరించారు. రైతులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ప్రశాంత్‌రెడ్డి స్పష్టం చేశారు.

# అనాజ్‌పూర్ దళితుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే హామీ

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**

అనాజ్‌పూర్ గ్రామానికి చెందిన దళిత కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్పందించారు. గురువారం ఉదయం గ్రామానికి చెందిన పలువురు దళిత కుటుంబసభ్యులు ఎమ్మెల్యేను కలిసి తమ ఇబ్బందులను వివరించారు. వారి నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను ప్రాధాన్యతతో పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చే విజ్ఞప్తులను నిర్లక్ష్యం చేయకుండా పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యంగా అణగారిన వర్గాల సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మహిళలు ఎమ్మెల్యేకు రాఖీలు కట్టి తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు. తమ సమస్యలపై స్పందించి భరోసా కల్పించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ చిలుక మధుసూదన్‌రెడ్డితో పాటు పలువురు గ్రామ పెద్దలు, దళిత కుటుంబాల సభ్యులు పాల్గొన్నారు.



# సోదరభావాన్ని చాటిన రాఖీ వేడుకలు

## ఆత్మీయంగా రాఖీలు కట్టుకున్న గీసుకొండ జడ్పీ పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు

గీసుకొండ, ఆగష్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:
మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందస్తు రాఖీ పండుగ వేడుకలు గురువారం ఆత్మీయ వాతావరణంలో నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని పరస్పరం రాఖీలు కట్టుకుని సోదరభావాన్ని చాటుకున్నారు. రాఖీ పండుగ ప్రాధాన్యాన్ని, ప్రేమానురాగాలుఆత్మీయతకు ఈ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. రాఖీలు కట్టుకుంటూ విద్యార్థులు ఒకరిపై ఒకరు అభిమానాన్ని చాటుకోవడంతో పాఠశాల ఆవరణ సందడిగా మారింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in


# సబితా ఇంద్రారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన సామ మహేందర్ రెడ్డి దంపతులు

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**



**మహేశ్వరం:** ఈవెన్‌తారా కన్వెన్షన్ హాల్‌లో జరిగిన వివాహ వేడుకలో బీఆర్ఎస్ పార్టీ మహేశ్వరం నియోజకవర్గ మాజీ సెక్రటరీ సామ మహేందర్ రెడ్డి దంపతులు పాల్గొన్నారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి తమ్ముడు నరసింహారెడ్డి కుమార్తె వివాహ వేడుకకు వారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.
ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డిని సామ మహేందర్ రెడ్డి దంపతులు మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయంగా పలకరించారు. కొద్దిసేపు కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులతో కలిసి ఆప్యాయంగా మాట్లాడుకున్నారు. అనంతరం సబితా ఇంద్రారెడ్డితో సామ మహేందర్ రెడ్డి దంపతులు సెల్ఫీ ఫోటో దిగారు. వివాహ వేడుకకు రాజకీయ ప్రముఖులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. దీంతో కన్వెన్షన్ హాల్‌లో సందడి నెలకొంది. సబితా ఇంద్రారెడ్డితో జరిగిన ఈ ఆత్మీయ కలయిక ఎంతో ఆనందాన్ని కలిగించిందని సామ మహేందర్ రెడ్డి తెలిపారు. వివాహ వేడుక సందర్భంగా కలుసుకుని ఆత్మీయంగా పలకరించుకోవడం, కలిసి ఫోటో దిగడం తమకు మధురమైన జ్ఞాపకంగా మిగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# ఓటర్ల జాబితాపై అవగాహన కల్పించిన ఆర్డీవో



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-

అబ్దుల్లాపూర్‌మెట్ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై నిర్వహించిన గ్రామ సభలో ఇబ్రహీంపట్నం రెవెన్యూ డివిజనల్ అధికారి పాల్గొని ప్రజలకు పలు సూచనలు చేశారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని ఆయన సూచించారు. ముసాయిదా ఓటర్ల జాబితాలో ఏ కారణం చేతనైనా పేరు నమోదు కాని అర్హత కలిగిన భారతీయ పౌరులు, అలాగే 2026 అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకునే యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తెలిపారు. ఇందుకోసం ఫారం6తో పాటు ప్రకటన పత్రం, అవసరమైన ఆధారాలను సమర్పించాలని సూచించారు. ముసాయిదా జాబితాలో పేరు, చిరునామా లేదా ఇతర వివరాల్లో తప్పులు, వ్యత్యాసాలు ఉంటే ఫారం8 ద్వారా సంబంధిత పత్రాలతో సవరణకు దరఖాస్తు చేసుకోవచ్చని వివరించారు. అదే విధంగా జాబితాలో పేరు ఉన్నప్పటికీ ఓటరుగా నమోదుకు అనర్హులైన వ్యక్తులు గుర్తిస్తే, సంబంధిత నియోజకవర్గానికి చెందిన ఓటరు ఫారం7తో పాటు ప్రకటన పత్రం సమర్పించి అభ్యంతరం తెలియజేయవచ్చన్నారు.
ప్రజలు ముసాయిదా ఓటర్ల జాబితాను పరిశీలించి, తమ క్లెయిమ్‌లు, అభ్యంతరాలను సెప్టెంబర్ 16, 2026లోపు సమర్పించాలని కోరారు. అలాగే నోటీసులు అందుకున్న ఓటర్లు ఎన్నికల సంఘం సూచించిన 13 రకాల పత్రాల్లో తమ వద్ద ఉన్న ఆధారాలతో సంబంధిత సహాయ ఎన్నికల నమోదు అధికారిని కలిసి విచారణకు హాజరు కావాలని ఆర్డీవో సూచించారు.

# సీఎం పి ఎఫ్ సమీక్ష సమావేశం

**హైదరాబాద్ ఎస్టేట్ 27ఆగష్టు**






మంచిర్యాల జిల్లా మందమరి ఏరియా జనరల్ మేనేజర్ (సింగరేణి) కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సీఎం పి ఎఫ్ సమీక్ష సమావేశం మందమరి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్. రాధాకృష్ణ ఆధ్వర్యంలో జరిగినది. సింగరేణి ఉద్యోగులకు సీ.ఎం.పి.ఎఫ (జవీూఖీ) మరియు పెన్షన్ సేవలను ఎలాంటి జాప్యం లేకుండా, పారదర్శకంగా అందించడమే లక్ష్యంగా పని చేస్తున్నామని సీ.ఎం.పి.ఎఫ రీజినల్ కమిషనర్లు (రీజన్-2) వై. భరత్ కుమార్ మరియు గోవర్ధన్ తెలిపారు. సీ.ఎం.పి.ఎఫ్, పెన్షన్ లావాదేవీలన్నీ సంపూర్ణంగా సి-కేర్స్ డిజిటల్ పోర్టల్ ద్వారానే నిర్వహిస్తున్నారు. కొత్తగా పెన్షన్ క్లెయిమ్‌లను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు 'ప్రయాస్' అనే నూతన పద్ధతిని అమలులోకి తెచ్చారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ ఆదేశాల మేరకు క్లెయిమ్‌లన్నింటినీ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ 'జీరో పెండింగ్' లక్ష్యాన్ని చేరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. ఏరియా లో ఉన్న సంక్షేమ అధికారులు వారి వారి గనులలో పెండింగ్ లో ఉన్న పిఎఫ్ మరియు పెన్షన్స్ క్లెయిమ్స్ త్వరగా క్లియర్ చేయాలని కోరగా. సీఎం పిఎఫ్ రీజినల్ కమిషనర్ పెండింగ్ లో ఉన్న ప్రతి క్లెమ్ ను త్వరగా పరిశీలించి క్లియర్ చేస్తామని హామీ ఇచ్చారు. మధ్యవర్తుల దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా కార్మికులు నేరుగా సేవలు పొందేలా చర్యలు తీసుకుంటున్నామని, ఉద్యోగులెవరూ ఇబ్బంది పడకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భముగా సీ.ఎం.పి.ఎఫ్ రీజినల్ కమిషనర్ వై. భరత్ కుమార్ ని మందమర్రి ఏరియా అధికారులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో మందమర్రి ఏరియా డీజీఎం (పర్సనల్) అశోక్, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ సత్యనారాయణ, సీ.ఎం.పి.ఎఫ్ సిబ్బంది ఎస్ ఎస్ ఏ, శ్రీమతి అనిత, వరప్రసాద్, వెంకట్ రెడ్డి, వివిధ గనుల సంక్షేమాధికారులు, సింగరేణి అధికారులు మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణలో అప్రమత్తంగా వ్యవహరించాలి

## "అర్హులైన ప్రతి ఓటరుకు హక్కు కల్పించడమే లక్ష్యం: కలెక్టర్ సి. నారాయణ రెడ్డి"

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**




రంగారెడ్డి జిల్లా: ఓటర్ల ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం మహేశ్వరం నియోజకవర్గంలోని బాలాపూర్ మున్సిపల్ వార్డులో నిర్వహించిన వార్డు సభలో ఆయన పాల్గొని ఓటర్ల సవరణ ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నో మ్యాపింగ్, ASD (Absent, Shifted, Duplicate) కేటగిరీల్లో ఉన్న ఓటర్ల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. 2002 ఓటర్ల జాబితాతో వివరాలు సరిపోలకపోవడం వంటి కారణాలతో నో మ్యాపింగ్‌లోకి వచ్చిన అర్హులైన ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ధ్రువపత్రాలను సమర్పించి తమ అర్హతను నిరూపించుకోవచ్చని తెలిపారు. ప్రభుత్వ సంస్థలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ రంగ బ్యాంకులు జారీ చేసిన ధ్రువపత్రాలు, ఉద్యోగి లేదా పెన్షన్ గుర్తింపు కార్డులు, పాస్‌పోర్ట్, నివాస ధ్రువపత్రం, భూమి లేదా ఇంటి కేటాయింపు పత్రాలు, పట్టాదారు పాస్‌బుక్ తదితర అనుమతించిన పత్రాలను అవసరాన్ని బట్టి సమర్పించవచ్చని వివరించారు. తప్పుడు లేదా సంబంధం లేని పత్రాలను అప్‌లోడ్ చేయకుండా జాగ్రత్త వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ జాబితాలో పేరు లేని అర్హులు ఫారం6, తొలగింపులు లేదా అభ్యంతరాల కోసం ఫారం7, పేరు, వయస్సు, చిరునామా వంటి వివరాల సవరణకు ఫారం8 వినియోగించాలని తెలిపారు. దీూాలు స్వయంగా వివరాలను మార్చకుండా, సంబంధిత ఫారం ద్వారా వచ్చిన దరఖాస్తుల ఆధారంగానే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఓటరు డ్రాఫ్ట్ జాబితాను పరిశీలించి తప్పులు ఉంటే వెంటనే సవరణకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. 2002 జాబితాలో తమ లేదా కుటుంబ సభ్యుల వివరాలను కూడా పరిశీలించుకోవాలని కోరారు. వార్డు సభలో కందుకూరు ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, బాలాపూర్ తహశీల్దార్ ఇందిరాదేవి, బీఎల్‌ఓలు, బీఎల్ఏలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**




షాద్‌నగర్: ప్రభుత్వ విద్య, మహిళాశిశు సంక్షేమం, వైద్య సేవలు ప్రజలకు సమర్థవంతంగా అందుతున్నాయా అనే అంశాలపై అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డాక్టర్ కె. కిరణ్మయి సూచించారు. గురువారం షాద్‌నగర్ మండలం సాతంరాయి గ్రామంలో ఆమె పర్యటించి ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌ను పరిశీలించారు. ముందుగా సాతంరాయి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ తరగతి గదుల్లో విద్యార్థులకు అందుతున్న బోధనా విధానాన్ని పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యం, పారిశుధ్య నిర్వహణ, తరగతి గదుల పరిశుభ్రత తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి చదువు, విద్యా ప్రగతి, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారుల హాజరు, ప్రీ-స్కూల్ విద్య, పౌష్టికాహారం పంపిణీ, కేంద్రం నిర్వహణ తీరును పరిశీలించారు. పిల్లలకు నాణ్యమైన పోషకాహారం అందించడంతో పాటు కేంద్రాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది హాజరు, మందుల లభ్యత, పారిశుధ్యం, మౌలిక వసతులను పరిశీలించారు. ప్రజలకు వైద్య సేవలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ సంస్థల ద్వారా ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని స్పష్టం చేశారు.

# ఎస్ ఐ ఆర్ పై వార్డు సభలు.. హియరింగ్ ప్రక్రియ పూర్తి

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**



ఆదిభట్ల సర్కిల్15 పరిధిలో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా గురువారం పోలింగ్ స్టేషన్ల వారీగా వార్డు సభలు నిర్వహించారు. ఓటర్ల జాబితాలోని వివరాలు, అభ్యంతరాలు, మార్పులు చేర్పులకు సంబంధించిన అంశాలపై అధికారులు ప్రజల నుంచి వివరాలు స్వీకరించారు. వివిధ పోలింగ్ కేంద్రాల పరిధిలో జరిగిన వార్డు సభల్లో బూత్ లెవల్ అధికారులు (దీూాలు), దీూా సూపర్‌వైజర్లు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఓటర్లు తమ పేర్లు, ఇతర వివరాలను పరిశీలించుకోవడంతో పాటు జాబితాలో ఏవైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలకు ూ×= ప్రక్రియపై అధికారులు అవగాహన కల్పించారు. ఇదే సమయంలో ూ×=లో భాగంగా గతంలో నోటీసులు జారీ చేసిన వ్యక్తులకు హియరింగ్ నిర్వహించారు. నోటీసులకు సంబంధించి వారి అభ్యంతరాలు, వివరణలను అధికారులు స్వీకరించి, వారు సమర్పించిన పత్రాలు, సంబంధిత రికార్డులను పరిశీలించారు. నిబంధనల ప్రకారం హియరింగ్ ప్రక్రియను పూర్తి చేశారు. కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అధికారులు పర్యవేక్షించారు. ూ×= ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా, ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని ఆదిభట్ల సర్కిల్15 డిప్యూటీ కమిషనర్ బి. సత్యనారాయణ రెడ్డి అధికారులకు సూచించారు. నోటీసులు జారీ చేసిన ప్రతి కేసులో సంబంధిత వ్యక్తుల వాదనలు, పత్రాలను సమగ్రంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వార్డు సభలకు ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని అధికారులు తెలిపారు. ఓటర్లు తమ వివరాలను పరిశీలించుకుని, అవసరమైన సవరణల కోసం సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు.

# అర్హులైన ప్రతి ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చూడాలి

## కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్

**హైదరాబాద్ ఎస్టేట్ 27ఆగష్టు**





ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ూ×=) ప్రక్రియలో భాగంగా మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మునిసిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో 1, 2, 3 పోలింగ్ బూత్‌లలో జరుగుతున్న ఫేజ్-2 నోటీసుల ప్రక్రియను జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల శ్రీనివాస్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా బూత్‌ల పరిధిలోని ఓటర్లు, దీూాలు మరియు స్థానికులతో మాట్లాడి ఫేజ్-2 నోటీసులకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ, ూ×= ప్రక్రియ అనేది ఓటర్ల జాబితాను మరింత పారదర్శకంగా, ఖచ్చితంగా రూపొందించేందుకు ఉద్దేశించిన ప్రక్రియ అయినప్పటికీ, అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా తమ ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు, BLO లు మరియు రాజకీయ పార్టీల BLA లు బాధ్యతగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని అన్నారు. ఫేజ్-2లో నోటీసులు అందుకున్న ఓటర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నోటీసులో పేర్కొన్న అంశాలను పూర్తిగా పరిశీలించి, అవసరమైన వివరాలు మరియు పత్రాలను నిర్ణీత విధానంలో సమర్పించాలని సూచించారు. ఈ సందర్భంగా కొన్ని అంశాలపై స్థానికులతో చర్చించి, ఓటర్లకు అవసరమైన సహకారం అందించేలా కాంగ్రెస్ పార్టీ తరఫున దీూాలకు సూచనలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ భీమ మల్లేష్ ,మాజీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు, దీూా లు, దీూా లు కార్యకర్తలు, ఓటర్లు మరియు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in

# ఎప్పటికి ఏది శాశ్వతం కాదు.. మంచితనం, పేరు మాత్రమే శాశ్వతం...

## - తెలంగాణ రాష్ట్రం కోసం పరితపించిన వ్యక్తి సుదర్శన్ రెడ్డి..
## - ఆయన పోరాటం ఎప్పటికి చిరస్మరణీయం...
## - మెడికల్ కాలేజీకీ పెద్ది సుదర్శన్ నామకరణం చేస్తాం, వారి కాంస్య విగ్రహాన్ని నెలకోల్పుతాం...
## - ప్రతి నియోజకవర్గంలో వారి విగ్రహం పెట్టి వారిని గౌరవించుకుందాం..



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

**తేది:27.08.2026 భూపాలపల్లి జిల్లా.**

ఈ రోజు భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర సాధనకై ఉద్యమ నాయకుడి ఉద్యమ బాటలో అలుపెరగని పోరాటం చేసిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత పెద్ది సుదర్శన్ రెడ్డి గారి సంతాప సభ కార్యక్రమాన్ని వరంగల్ జిల్లా జడ్పీ మాజీ ఛైర్పర్సన్ & భూపాలపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు గండ్ర జ్యోతి గారి అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు,మాజీ లోక్ సభా సభ్యుడు బోయినిపల్లి వినోద్ కుమార్ గారు,భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి గారు మరియు భూపాలపల్లి, నర్సంపేట నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

పెద్ది మరణించిన రోజున హరీష్ రావు గారు, కేటీఆర్ గారే కాదు జిల్లా, రాష్ట్ర స్థాయిలో ఉన్న మాజీ మంత్రులు, నాయకులు అందరూ కూడా వచ్చి అక్కడ కూర్చున్నారు. అది చూస్తుంటే ఎన్నో విషయాలు గుర్తొచ్చాయి, చాలా బాధగా అనిపించింది.
ఆ రోజు పెద్దలు మాజీ మంత్రి గారు మాట్లాడుతూ ప్రశాంత్ రెడ్డి గారు తెలంగాణ ఏర్పడిన తర్వాత జరిగిన మొట్ట మొదటి ఎన్నికల్లో పెద్ది సుదర్శన్ రెడ్డి గారు ఓడిపోయినప్పుడు కేసీఆర్ గారు ఎంతో బాధపడ్డారని చెప్పారు. అయ్యో పెద్ది ఓడిపోయాడే, అయ్యో పెద్ది ఓడిపోయాడే అని కేసీఆర్ గారు అన్నారని గుర్తు చేశారు.ఆ రోజు పెద్ది సుదర్శన్ రెడ్డి గారు గెలిచి ఉంటే, బహుశా మంచి స్థానంలో ఉండి మంత్రిగా కూడా సేవలందించే అవకాశం వచ్చి ఉండేదేమో అని మాకు అనిపించింది. తర్వాత మేమంతా కలిసి మాట్లాడుకున్నాం. అందరూ ఎంతో ఆత్మీయంగా, మంచిగా మాట్లాడుకోవడం జరిగింది.ఏది ఏమైనా, ఈ రోజు పార్టీ మొత్తం ఆ కుటుంబానికి అండగా నిలిచింది. కేసీఆర్ గారు స్వయంగా హాస్పిటల్‌కు రావడం, అదే విధంగా నల్లబెల్లికి వచ్చి దాదాపు అరగంట పాటు ఎంతో గంభీరమైన మౌనంతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో గడపడం మనం చూశాం.అదే విధంగా హరీష్ రావు గారు, కేటీఆర్ గారు, ఇతర నాయకులందరూ కూడా వచ్చి ఒక కుటుంబ సభ్యుడికి ఏ విధంగా అండగా నిలుస్తామో, అంతకంటే ఎక్కువగా పార్టీ వారి కుటుంబానికి అండగా నిలిచిందని మనమందరం చూశాం.దానిని మనమందరం గుర్తుంచుకొని ముందుకు సాగాలి. పెద్ది సుదర్శన్ రెడ్డి గారి ఆశయం ఏమిటో అందరూ చక్కగా వివరించారు. ఆయన ఆశయాలకు అనుగుణంగానే మనమందరం కలిసి పని చేద్దాం.
ఎందుకంటే ఈ రోజు ఎవరు ఏ కర్తవ్యంలో ఉన్నారో, ఆ కర్తవ్యాన్ని వంద శాతం నిబద్ధతతో నిర్వర్తించాలి. ఆ బాధ్యతలో ఉండి ఇటు అటు వెళితే, మనకు సమంజసమైన స్థానం దక్కదు. ఈ రోజు పెద్ది సుదర్శన్ రెడ్డి గారికి ఇంతటి ప్రజాభిమానం లభించిందంటే, ఆయన తన కమిట్‌మెంట్‌తో, నిబద్ధతతో ప్రజల కోసం పని చేశారు కాబట్టే. అందుకే ప్రజల హృదయాల్లో ఇంతటి ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు.
కాబట్టి మనమందరం కూడా పార్టీ కోసం నిబద్ధతతో పని చేయాలి. సుదర్శన్ రెడ్డి గారు ఎప్పుడూ ఒక మాట అనేవారు ఈసారి అనవసరంగా ఓడించిండ్రు. ఆ రేవంత్ రెడ్డిని ఎట్లా ముఖ్యమంత్రిని చేసింద్రో ఏమో అర్థం కాదు. కానీ మళ్లీ మన సార్ రావాలి మళ్లీ మన సార్ కేసీఆర్ గారు ముఖ్యమంత్రి కావాలి అని ఆయన నోటి నుంచి ఎప్పుడూ వినిపించేది.కాబట్టి రేపు మనమందరం పార్టీకి కంకణబద్ధులమై, ఒక్క తాటిపై నడిస్తే కేసీఆర్ గారి గెలుపు, మన బీఆర్ఎస్ పార్టీ గెలుపు అవలీలగా సాధ్యమవుతుందని మీ అందరికీ మరోసారి గుర్తు చేస్తున్నాను.ఏది ఏమైనా, ఈ రోజు వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను. మనవంతు సహాయ సహకారాలు ఎప్పటికీ అందిస్తూ, ఆ కుటుంబానికి అండగా నిలుద్దామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.పెద్దలు వినోద్ కుమార్ గారు మరియు పిలవగానే వచ్చి, ఓపికగా మన మధ్య ఇంతసేపు ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శాంతినగర్ శివారులో పేకాట స్థావరంపై పోలీసుల దాడి
## ముగ్గురు అరెస్ట్.. నలుగురు పరారీ



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

చిట్యాల: శాంతినగర్ శివారు ప్రాంతంలో రహస్యంగా పేకాట ఆడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు చిట్యాల పోలీసులు ఆకస్మిక దాడి నిర్వహించారు. ఎస్సై పోచంపల్లి సతీష్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది చేపట్టిన ఈ దాడిలో ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మరో నలుగురు వ్యక్తులు అక్కడి నుంచి పరారైనట్లు పోలీసులు తెలిపారు.
ఘటనా స్థలం నుంచి రూ.5,500 నగదు, 52 పేకాట కార్డులను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. పట్టుబడిన వారిపై తెలంగాణ గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.
గ్రామాలు, శివారు ప్రాంతాల్లో చట్టవిరుద్ధంగా పేకాట, జూదం వంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై పోచంపల్లి సతీష్ హెచ్చరించారు. పరారీలో ఉన్న వారిని త్వరలోనే పట్టుకుంటామని తెలిపారు. ఎక్కడైనా ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.
స్వాధీనం చేసుకున్నవి:
రూ.5,500 నగదు
52 పేకాట కార్డులు

# నూతన వధూవరులను ఆశీర్వదించిన చందుపట్ల కీర్తి రెడ్డి గారు



**హైదరాబాద్ ఎస్టేట్ చిట్యాల ప్రతినిధి మ్యాదరి సునీల్**

చిట్యాల: చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామానికి చెందిన సురేష్‌రమ్యల వివాహ మహోత్సవానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీమతి చందుపట్ల కీర్తి రెడ్డి గారు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ ఏడు నూతుల నిశిధర్ రెడ్డి గారు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ సందర్భంగా నూతన దంపతుల వైవాహిక జీవితం సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి మైదం శ్రీకాంత్, సీనియర్ నాయకులు గజనాల రవీందర్, పెరుమాండ్ల రాజు, వల్లాల ప్రవీణ్, కింసారపు ప్రభాకర్, రాయిని శ్రీనివాస్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# కందుకూరు వర్కింగ్ ప్రెసిడెంట్‌ఎరుకల శ్రీనివాస్ గౌడ్ గుమ్మడవెల్లి

**హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి ఆగస్టు 27**

రంగారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల గౌడ సంఘం నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కేంద్రంలోని సీతారామశాస్త్రి ఫంక్షన్ హాల్లో గౌడ సంఘం సభ్యులు, మాజీ అధ్యక్షులు బాలగోని రమేష్ గౌడ్, సరికొండ వెంకటేష్ గౌడ్, అనేగౌని పాండు గౌడ్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించారు. నూతన అధ్యక్షుడిగా సౌడపు శేఖర్ గౌడ్ (కొత్తగూడ), వర్కింగ్ ప్రెసిడెంట్గా ఎరుకల శ్రీనివాస్ గౌడ్ (గుమ్మడవెల్లి) ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఇంద్రకంటి కుమార్ గౌడ్, తోకల రాజ్ గౌడ్, మాదారం రాకేష్ గౌడ్, పోతురాజు నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా పల్స వెంకటేష్ గౌడ్, ఆయిల సురేష్ గౌడ్, కోశాధికారిగా శ్రీనివాస్ గౌడ్ ఎంపికయ్యారు. ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా బంటారం శ్రీనివాస్ గౌడ్, చుక్క సురేష్ గౌడ్, అనేగౌని సురేష్ గౌడ్, బుద్ధోల్ల మల్లేష్ గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా కొండం శివశంకర్ గౌడ్, గౌని మల్లేష్ గౌడ్, అర్జున్ గౌడ్, అల్వాల బిక్షపతి గౌడ్, బుడ్డాల్ల దశరథ గౌడ్లను ఎన్నుకున్నారు.యూత్ విభాగం అధ్యక్షుడిగా గిల్లికత్తుల మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కొత్తపేట సురేష్, ఉపాధ్యక్షులుగా తాళ్ల వెంకటేష్, సరికొండ సురేష్ గౌడ్లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు, మాజీ సర్పంచులు పల్స కృష్ణ గౌడ్, మాధురి దిలీప్ గౌడ్, నరసింహం గౌడ్, జయమ్మ సదానంద గౌడ్, పల్లె కృష్ణ గౌడ్, దేవి పాండు గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సంధ్య దామోదర్ గౌడ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ యుగేందర్ గౌడ్, ఉపసర్పంచులు మమతా వెంకటేష్ గౌడ్, ఎలిమినేటి సంజీవ గౌడ్, మాజీ ఉపసర్పంచులు పల్స వెంకటేష్ గౌడ్, పద్మా ప్రభాకర్ గౌడ్ తో పాటు గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# జీఓ 97పై విద్యార్థుల గళం
## పాలిటెక్నిక్ ఆందోళనకు బీఆర్ఎస్ మద్దతు..
## అరెస్టులు కాదు.. చర్చలే పరిష్కారం

**వరంగల్, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**



పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై ప్రభావం చూపుతున్న జీఓ నంబర్ 97ను వెంటనే పునఃపరిశీలించి, విద్యార్థుల ప్రయోజనాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు. తన్నీరు హరీశ్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొని వారి సమస్యలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వం చర్చలకు బదులుగా అరెస్టులు, నిర్బంధ చర్యలకు పాల్పడటం సరికాదని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా నిలిచిన నాయకులను మట్టెవాడ సీఐ అరెస్టు చేయడంపై ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల గొంతు నొక్కడం కాదు.. వారి ప్రశ్నలకు సమాధానం చెప్పాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీఓ నంబర్ 97 కేవలం ఒక ప్రభుత్వ ఉత్తర్వుకు సంబంధించిన అంశం కాదని, వేలాది మంది పాలిటెక్నిక్ విద్యార్థుల చదువు, ఉన్నత విద్య, నైపుణ్యాలు, ఉపాధి అవకాశాలతో ముడిపడిన కీలక అంశమని నాయకులు పేర్కొన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులకు సాంకేతిక విద్య మెరుగైన ఉపాధి అవకాశాలకు మార్గం చూపుతోందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును ప్రభావితం చేసే నిర్ణయాలపై విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులు, సాంకేతిక నిపుణులతో ప్రభుత్వం విస్తృతంగా చర్చించాలని కోరారు. విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్ణయాలు తీసుకోవడం వల్ల వారి విద్యా ప్రగతికి, భవిష్యత్ అవకాశాలకు ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల ఆందోళనలను అణచివేయడం సమస్యకు పరిష్కారం కాదని, అరెస్టులతో వారి ఆవేదన తగ్గదని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ప్రతినిధులతో చర్చలు జరిపి జీఓ నంబర్ 97పై స్పష్టత ఇవ్వాలని, విద్యార్థుల విద్యా ప్రయోజనాలకు భంగం కలగకుండా అవసరమైన మార్పులు చేపట్టాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడితే సహించేది లేదని, వారి హక్కుల కోసం ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని బీఆర్ఎస్ నాయకులు స్పష్టం చేశారు. అరెస్టయిన వారిలో సంగెంగీసుకొండ ప్రాంతానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు గద్దె బాబు (వసంతపురం), వరంగల్ కార్పొరేషన్ 16వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కత్తెరపల్లి దామోదర్ (గాడెపల్లి), యార బాలకృష్ణ (కుంటపల్లి), పెండ్లి పురుషోత్తంరెడ్డి (మొండ్రాయి), బందెల రమేశ్‌బాబు (ఎల్గూర్ రంగంపేట), సొల్తి నరేందర్ (బొల్లికుంట), జూలూరి లెనిన్ (కొమ్మాల), ఐలోని అభిషేక్ (ఎల్కుర్తి హవేలీ), తరగల ప్రసాద్ (దూపకుంట) తదితరులు ఉన్నారు. జీఓ 97పై పునరాలోచన చేయాలి.. పాలిటెక్నిక్ విద్యార్థులకు న్యాయం చేయాలి.

# హరీశ్‌రావు, వినయ్ భాస్కర్ అరెస్ట్
## జీఓ 97పై విద్యార్థుల ఆందోళనకు సంఘీభావానికి వెళ్తుండగా అదుపులోకి

**వరంగల్, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**



జీఓ నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు చేపట్టిన ఆందోళనకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, వరంగల్ పశ్చిమ మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ్ భాస్కర్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారిని హనుమకొండలోని సుబేదారి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. హరీశ్‌రావు వరంగల్ పర్యటన నేపథ్యంలో వినయ్ భాస్కర్ నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. విద్యార్థుల ఆందోళనకు మద్దతుగా వెళ్లేందుకు సిద్ధమైన వినయ్ భాస్కర్‌ను తొలుత హౌస్ అరెస్ట్ చేశారు. అనంతరం హరీశ్‌రావును కూడా పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు బీఆర్ఎస్ నాయకులు వెల్లడించారు. వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాన్ని అణచివేసే ధోరణిని ప్రభుత్వం విడనాడాలని అన్నారు. జీఓ నంబర్ 97 ద్వారా విద్యార్థులపై ప్రభావం చూపే నిర్ణయాలను ప్రశ్నిస్తున్న నాయకులను నిర్బంధించడం అ ్రవ జా స్వా వి ం క వ ం ని విమర్శించారు. శాంతియుతంగా విద్యార్థులకు సంఘీభావం తెలిపేందుకు వెళ్తున్న హరీశ్‌రావును అడ్డుకోవడం సరికాదన్నారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ముందస్తు అరెస్టులు, నిర్బంధాలను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఆందోళనలను అణచివేయడం కాకుండా విద్యార్థులతో ప్రభుత్వం చర్చలు జరిపి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశంలో ప్రభుత్వం మొండివైఖరి వీడాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలపై ప్రజాస్వామ్య పద్ధతిలో పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. హరీశ్‌రావు, వినయ్ భాస్కర్ అదుపులోకి తీసుకున్నారనే సమాచారం వెలువడటంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కలకలం రేగింది. సుబేదారి పోలీస్‌స్టేషన్ వద్దకు పార్టీ నాయకులు, కార్యకర్తలు చేరుకునే అవకాశం ఉండటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు.

RNI No Tel / 2012 /4241
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in



# బ్యాగు కోసి రూ.1.50 లక్షల చోరీ

## - కలెక్షన్ నగదుపై కన్నేసిన హెల్పర్.. అరెస్టు



**గీసుగొండ, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**

డీసీఎం వాహనంలో తీసుకెళ్తున్న విక్రయాల కలెక్షన్ నగదు బ్యాగును కోసి రూ.1.50 లక్షలు చోరీ చేసి పరారైన హెల్పర్‌ను గీసుగొండ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుడి నుంచి రూ.20 వేల నగదు, శామ్‌సంగ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ డి. విశ్వేశ్వర్ తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. గొర్రెకుంటకు చెందిన తాంటికంటి భాస్కర్ ఓ బేకరీ ఉత్పత్తుల సంస్థలో సేల్స్‌మ్యాన్‌గా పనిచేస్తున్నారు. ఈ నెల 21న డ్రైవర్ కుళ్ల సునీల్, హెల్పర్ యాద గణేష్ (25)తో కలిసి డీసీఎం వాహనంలో స్వీట్లు, బేకరీ ఉత్పత్తుల విక్రయాల కోసం విజయవాడ, మచిలీపట్నం ప్రాంతాలకు వెళ్లారు. విక్రయాలు పూర్తిచేసుకుని కలెక్షన్ నగదుతో తిరిగి వస్తుండగా ఈ నెల 23న సాయంత్రం జాన్‌పాక్‌లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద డీజిల్ పోయించేందుకు వాహనాన్ని నిలిపారు. భాస్కర్ నగదు ఉన్న బ్యాగుకు తాళం వేసి సీటు వెనుక ఉంచి బిల్లు తీసుకునేందుకు కిందకు దిగారు. ఆ సమయంలో గణేష్ క్యాబిన్‌లోనే ఉన్నాడు. బిల్లు తీసుకుని తిరిగి వచ్చేసరికి గణేష్ కనిపించలేదు. నగదు బ్యాగును పరిశీలించగా కింది భాగాన్ని కోసి ఉండటాన్ని గుర్తించారు. అందులోని రూ.1.50 లక్షలు కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు గణేష్‌ను గుర్తించి అరెస్టు చేశారు. అతడి వద్ద నుంచి రూ.20 వేల నగదు, శామ్‌సంగ్ సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. నిందితుడికి గతంలోనూ ఓ దొంగతనం కేసులో ప్రమేయం ఉన్నట్లు దర్యాప్తులో వెల్లడైందని సీఐ తెలిపారు. అనంతరం నిందితుడిని న్యాయస్థానంలో హాజరుపరచగా, కోర్టు ఆదేశాల మేరకు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

డి. విశ్వేశ్వర్, సీఐ, గీసుగొండ

# అన్నయ్య చెల్లెమ్మకు రక్ష.. చెల్లెమ్మ అన్నయ్యకు రక్ష

## రక్షాబంధన్ వేడుకల్లో ఎస్ఎఫ్ఐ నాయకుల సందేశం



పరకాల, ఆగస్టు హైదరాబాద్ ఎస్టేట్:
అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్ వేడుకలను ఎస్ఎఫ్ఐ పరకాల పట్టణ, మండల కమిటీల ఆధ్వర్యంలో ముందస్తుగా ఘనంగా నిర్వహించారు. పట్టణ అధ్యక్షుడు బొజ్జ హేమంత్, మండల అధ్యక్షుడు బొచ్చు ఈశ్వర్ ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలు, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎస్సార్ ఉన్నత పాఠశాల, శారద ఉన్నత పాఠశాల, సాహితి జూనియర్ కళాశాలలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ రక్షాబంధన్ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, పరస్పర రక్షణకు ప్రతీకగా నిలిచే పండుగ అన్నారు. చెల్లెళ్ల ఆశీస్సులు అన్నదమ్ములకు ఎల్లప్పుడూ అండగా ఉండాలని, అన్నదమ్ములు తమ ఆడపడుచులకు కష్టసుఖాల్లో తోడుగా, నీడగా నిలవాలని ఆకాంక్షించారు. "అన్నయ్య చెల్లెమ్మకు రక్ష.. చెల్లెమ్మ అన్నయ్యకు రక్ష.. వారిద్దరూ ఈ దేశానికి రక్ష" అనే సందేశాన్ని విద్యార్థులకు అందించారు. రక్షాబంధన్ స్ఫూర్తి కుటుంబ బంధాలకే పరిమితం కాకుండా పరస్పర గౌరవం, ఆప్యాయత, బాధ్యత వంటి విలువలను పెంపొందించేలా ఉండాలని వారు పేర్కొన్నారు. విద్యార్థులు సోదరభావంతో మెలిగి, సమాజంలో మానవీయ విలువలను పెంపొందించడంలో భాగస్వాములు కావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కార్యదర్శి ఎండీ అఫ్రోజ్, మండల ఉపాధ్యక్షులు రాహుల్, యశ్వంత్, రామ్‌చరణ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలం

## ఓటరు జాబితాలో పేరు, వివరాలు పరిశీలించుకోవాలి : కనుకుంట్ల రంజిత్‌కుమార్



**వరంగల్, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**

ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి అర్హ ఓటరు పరిశీలించుకోవాలని, నమోదైన వివరాల్లో ఏమైనా తప్పులు ఉంటే వెంటనే సరిచేసుకోవాలని భాజపా ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకుడు కనుకుంట్ల రంజిత్‌కుమార్ సూచించారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును నిర్ధారించుకునేలా జాబితాను పరిశీలించుకోవాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న వార్డు సభల్లో భాగంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 27వ డివిజన్‌లోని ప్లాటినం జూబ్లీ పాఠశాలలో ఏర్పాటు చేసిన 150, 151 పోలింగ్ కేంద్రాల ఓటరు జాబితాను భాజపా నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా రంజిత్‌కుమార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేరు ఉన్నదీ లేనిదీ మాత్రమే కాకుండా పేరు, చిరునామా, ఇతర వివరాలు సక్రమంగా నమోదయ్యాయో లేదో కూడా ప్రతి ఒక్కరూ సరిచూసుకోవాలన్నారు. అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేని వారు, నమోదైన వివరాల్లో మార్పులు లేదా సవరణలు అవసరమైన వారు నిర్దేశిత ప్రక్రియ ప్రకారం సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాకు సంబంధించి ఏవైనా సందేహాలు, ఇబ్బందులు ఎదురైతే సంబంధిత బూత్ స్థాయి అధికారులను సంప్రదించి అవసరమైన సహాయం పొందాలని తెలిపారు. 150వ పోలింగ్ కేంద్రం బీఎల్‌ఓగా సునీత, 151వ పోలింగ్ కేంద్రం బీఎల్‌ఓగా రవళి అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఓటు హక్కు ప్రతి అర్హ పౌరుడి ప్రజాస్వామ్య హక్కు అని, ప్రతి ఓటు ప్రజాస్వామ్యానికి బలమని రంజిత్‌కుమార్ అన్నారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రజలు చురుగ్గా భాగస్వాములై తమ వివరాలను ముందుగానే పరిశీలించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాజపా బీఎల్‌ఏ-2 తమ్మిశెట్టి క్రాంతికుమార్, సూర శ్రీనివాస్, గబ్బేటి ప్రవీణ్, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారుల చేతికి స్మార్ట్ రేషన్ కార్డులు

## గీసుకొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో పంపిణీ..

## పెద్ద సంఖ్యలో తరలివచ్చిన ప్రజలు




**గీసుకొండ, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**

గీసుకొండ మండల కేంద్రంలోని గీసుకొండ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉపసర్పంచ్ కోట ప్రమోద్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీరగోని రాజ్‌కుమార్ మాట్లాడుతూ... ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందేలా గ్రామపంచాయతీ తరఫున సహకారం అందిస్తామని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కోసం గ్రామపంచాయతీ వద్దకు లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. కార్డుల స్వీకరణలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా గ్రామపంచాయతీ సిబ్బంది అవసరమైన సహకారం అందించారు. లబ్ధిదారుల వివరాలను పరిశీలిస్తూ పంపిణీ ప్రక్రియను క్రమబద్ధంగా నిర్వహించారు. ప్రభుత్వం అందించే రేషన్ సేవలను పొందడంలో స్మార్ట్ రేషన్ కార్డులు కీలకంగా ఉండనున్న నేపథ్యంలో కార్డులు అందుకున్న లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, లబ్ధిదారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# పెళ్లి వేడుకల్లో మంత్రి కొండా సురేఖ

## నూతన వధూవరులకు ఆశీస్సులు..

## అభిమానులతో ఆప్యాయంగా మాట్లాడిన మంత్రి





**వరంగల్, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**

రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖల మంత్రి కొండా సురేఖ గురువారం వరంగల్, హనుమకొండ జిల్లాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు. వరంగల్ ఉర్సుగుట్ట, గీసుగొండ కోటగండి, కొనాయమాకుల, ములుగు రోడ్డుతో పాటు పలు ప్రాంతాల్లో జరిగిన వివాహ కార్యక్రమాల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు నూతన వస్త్రాలను బహూకరించి, వారి వైవాహిక జీవితం సుఖసంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వివాహ వేడుకలకు హాజరైన కుటుంబ సభ్యులు, బంధువులు, ఆహ్వానితులతో మంత్రి సురేఖ ఆప్యాయంగా మాట్లాడారు. తనను కలిసిన అభిమానులను పలకరించి వారితో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. దీంతో ఆయా వివాహ వేడుకల్లో సందడి నెలకొంది. తనపై అభిమానులు, కార్యకర్తలు చూపుతున్న ఆప్యాయత పట్ల మంత్రి సురేఖ సంతోషం వ్యక్తం చేశారు. తనపై ఇంతటి అభిమానం, ఆప్యాయత, అనురాగం చూపిస్తూ తన వెంట నడిచే వ్యక్తులు ఉండటం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని ఆమె పేర్కొన్నారు. ఇది ఇక అనవసర పదజాలం లేకుండా, మీ ఇచ్చిన సమాచారానికే పరిమితమై, సాధారణ పాఠకుడికి సులభంగా అర్థమయ్యే విధంగా ఉన్న ఫైనల్ కాపీ.

# రోడ్డుపై రక్తసిక్తం.. వృద్ధ రైతు మృతి

## - కొమ్మాలదస్రుతండా మధ్య కారు బీభత్సం..

## - టీవీఎస్ ఎక్స్ఎల్‌ను ఢీకొట్టిన కారు





**గీసుకొండ, ఆగస్టు 27 హైదరాబాద్ ఎస్టేట్:**

వరంగల్‌నర్సంపేట ప్రధాన రహదారిపై జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వృద్ధ రైతు మృతి చెందాడు. కొమ్మాల గ్రామ స్టేజీదస్రుతండా మధ్య గురువారం సాయంత్రం కారు, టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనం ఎదురెదురుగా ఢీకొన్న ఘటనలో సంగెం మండలం వంజరపల్లికి చెందిన గోనె సమ్మయ్య (70) అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పోలీసుల వివరాల ప్రకారం.. వ్యవసాయ పనిముట్లకు వెల్డింగ్ చేయించేందుకు సమ్మయ్య తన టీవీఎస్ ఎక్స్ఎల్ వాహనంపై కొమ్మాల వైపు వెళు తున్నాడు. సుమారు సాయంత్రం 3.30 గంటల సమయంలో కొమ్మాలదస్రుతండా మధ్యకు చేరుకున్నాడు. అదే సమయంలో నర్సంపేట వైపు నుంచి వరంగల్ వైపు వస్తున్న కారు వేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా నడుపుతూ సమ్మయ్య వాహనాన్ని ఎదురుగా ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఢీకొన్న అనంతరం సమ్మయ్యను వాహనంతో సహా కారు కొంతదూరం ఈడ్చుకెళ్లింది. ఈ ఘటనలో ఆయన తలకు బలమైన గాయంతోపాటు ముఖం, ఛాతీ, ఎడమ తొడ, ఎడమ చేయి, కుడి చేయిపై తీవ్ర గాయాలయ్యాయి. తీవ్ర రక్తస్రావంతో సంఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు పేర్కొన్నారు. సమ్మయ్య భార్య గోనె సరోజన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ వనంప్రమోద్ కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు గీసుకొండ ఇన్‌స్పెక్టర్ డి.విశ్వేశ్వర్ తెలిపారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతున్నట్లు పేర్కొన్నారు.

# నేషనల్ టాలెంట్ పరీక్ష ద్వారా 2.5 కోట్ల స్కాలర్‌షిప్లు

## - ఆంతే 2026 లాంఛనంగా ప్రారంభం




**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ వరంగల్లు:**
జాతీయస్థాయిలో ప్రతి ఏటా ఉత్తమ విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఆకాష్ విద్యాసంస్థలు నిర్వహించే నేషనల్ టాలెంట్ హంట్ పరీక్ష 'అంతే 2026' కు దరఖాస్తు చేసుకోవాలని సంస్థ వైస్ ప్రెసిడెంట్ (అడ్మిషన్స్) అరబింద్, స్టేట్ హెడ్ అమిత్ , బ్రాంచ్ హెడ్ రాజేష్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం హనుమకొండ లో గల ఆకాష్ విద్యా సంస్థల కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పరీక్షలో మెరిట్ సాధించిన విద్యార్థులకు ఉచితంగా నీట్, జేఈఈ కోర్సులలో శిక్షణ ఇస్తామని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా సుమారు 2.5 కోట్ల రూపాయల స్కాలర్షిప్ లను ఈ ఆంతే పరీక్ష ద్వారా ఎంపిక చేస్తామని పరీక్షలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి నగదు బహుమతులు కూడా అందిస్తామని తెలిపారు. ఈ పరీక్షలు అక్టోబర్ 27 నుంచి నవంబర్ ఒకటో తేదీ వరకు ఆన్లైన్లోనూ అదేవిధంగా ఆఫ్లైన్లో ఆకాష్ కేంద్రాలలో మరియు వివిధ ఆకాష్ నిర్వహించే కేంద్రాలలో అక్టోబర్ 11,25 నవంబర్ 1 తేదీలలో ఈ పరీక్షలు ఉంటాయని తెలిపారు. విద్యార్థులు 9 నుంచి 12వ తరగతి చదివే వారు ఎవరైనా ఆన్ లైన్లో తమ వెబ్ సైటు లో నమోదు చేసుకొని పోటీ పరీక్షలకు హాజరయి స్కాలర్షిప్ సాధించాలని పేర్కొన్నారు.
అంతే 2026ను గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న ఈ పోటీ పరీక్ష ఇప్పటివరకు కోటి మంది పైగా విద్యార్థులు పాల్గొన్నారు పేర్కొన్నారు. వేలాదిమంది ఉచితంగా శిక్షణ పొంది జాతీయ స్థాయిలో మొదటి పది ర్యాంకులలో తమ స్థానాలు పదిలపరుచుకున్నారని తెలిపారు. వరంగల్ ప్రాంతంలో కూడా నీట్, జేఈఈ ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ అకాడమిక్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
28 శుక్రవారం ఆగస్టు 2026

# రాజకీయ పలుకుబడితో రూ.14.77 లక్షల మోసం

**హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఆగస్టు 27:-**



ఆదిభట్ల: రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులతో తనకు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని నమ్మించి ఓ వ్యక్తి నుంచి రూ.14.77 లక్షలు వసూలు చేసిన వ్యక్తిని ఆదిభట్ల పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. రావిరాల గ్రామానికి చెందిన మీగడ మురళి సూర్యగిరి ఎల్లమ్మ ఆలయంలో పూజారిగా పనిచేస్తున్న సమయంలో అనాజ్‌పూర్‌కు చెందిన తాటిపల్లి నవీన్ గౌడ్‌తో పరిచయం ఏర్పడింది. తన రాజకీయ పలుకుబడితో తక్కువ ధరకు వీఐపీ కోటాలో కొత్త కారు ఇప్పిస్తానని నమ్మించిన నవీన్ గౌడ్.. విడతల వారీగా రూ.11 లక్షలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అదేవిధంగా ఇబ్రహీంపట్నంలో డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు ఇప్పిస్తానని చెప్పి ప్రాసెసింగ్, ఇతర ఖర్చుల పేరుతో మరో రూ.3,77,150 వసూలు చేసినట్లు పేర్కొన్నారు. డబ్బులు తీసుకున్న అనంతరం కారు, ఇల్లు ఇప్పించకుండా కాలయాపన చేయడంతో మురళి నిలదీశాడు. దీంతో తన పరువుకు భంగం కలిగించావంటూ రూ.50 లక్షల పరువునష్టం దావా వేస్తానని నవీన్ గౌడ్ బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు. అతనిపై గతంలో అబ్దుల్లాపూర్‌మెట్, ఎల్‌బీనగర్, మహబూబ్‌నగర్ ప్రాంతాల్లో నాలుగు చీటింగ్ కేసులు ఉన్నట్లు ఆదిభట్ల ఎస్ హెచ్ ఓ (ఎస్ రమేష్) తెలిపారు.

# సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ : దరఖాస్తుల ఆహ్వానం

**హైదరాబాద్, ఆగస్టు 27:**



నేషనల్ అకాడమీ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ ఆధ్వర్యంలో గ్లోబల్ డిమాండ్ కలిగిన సైబర్ సెక్యూరిటీ, ఎథికల్ హ్యాకింగ్ కోర్సుల్లో ఆన్‌లైన్ శిక్షణ కోసం తెలంగాణ వ్యాప్తంగా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ విమలారెడ్డి తెలిపారు.

ఇంటర్, పాలిటెక్నిక్ డిప్లొమా, డిగ్రీ, పీజీ, ఇంజినీరింగ్ విద్యార్థులతో పాటు సాఫ్ట్‌వేర్, ఐటీ, బ్యాంకింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, డిఫెన్స్, పోలీస్ శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు కూడా ఈ ఆన్‌లైన్ కోర్సులకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు.

కోర్సుల వివరాలు & విశేషాలు:

అందుబాటులో ఉన్న కోర్సులు: సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, డిప్లొమా ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్, పీజీ డిప్లొమా, మాస్టర్ ప్రోగ్రామ్ ఇన్ సైబర్ సెక్యూరిటీ & ఎథికల్ హ్యాకింగ్.

శిక్షణ కాలవ్యవధి: 5 నెలల నుంచి 10 నెలలు.

ఫీజు రాయితీ: కోర్సు ఫీజులో 50% ప్రత్యేక రాయితీ కలదు.

సర్టిఫికేషన్: శిక్షణ పూర్తి చేసుకున్న వారికి కేంద్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన సంస్థ ద్వారా సర్టిఫికెట్లు ప్రదానం చేయబడతాయి.

ఈ కోర్సులు పూర్తి చేసిన వారికి దేశ, విదేశాల్లో సైబర్ సెక్యూరిటీ ఆఫీసర్, ఇన్ఫర్మేషన్ అనలిస్ట్, పెనెట్రేషన్ టెస్టర్, సెక్యూరిటీ ఆర్కిటెక్ట్, ఐటీ సెక్యూరిటీ ఇంజనీర్ వంటి కీలక ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు.

ఆసక్తి గల అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి www.nationalcybersecurityacademy.org వెబ్‌సైట్‌ను సందర్శించవచ్చు లేదా 7893141797 ఫోన్ నంబరులో సంప్రదించవచ్చు.

# జగన్ హయాంలో సాగునీటి ప్రాజెక్టుల ధ్వంసం : అచ్చెన్నాయుడు



వైసీపీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఇరిగేషన్ ప్రాజెక్టులను సర్వనాశనం చేశారని మంత్రి అచ్చెన్నాయుడు మండిపడ్డారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న జగన్ పోలవరం పనులను నిర్లక్ష్యం చేయకుండా కొనసాగించి ఉంటే రాష్ట్రంలో ఎల్ నినో పరిస్థితులు వచ్చినా రైతులకు ఎలాంటి ఇబ్బంది ఉండేది కాదని వ్యాఖ్యానించారు.టీడీపీ నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హంద్రీనీవా ప్రాజెక్టుపై 16 నెలల్లోనే రూ.3,500 కోట్లు ఖర్చు చేసి కడప, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించామని అచ్చెన్నాయుడు తెలిపారు. గతంలో 74 శాతం మేర పూర్తయిన పోలవరం ప్రాజెక్ట్‌ను వైసీపీ ప్రభుత్వం రాగానే ఒక ఏడాది పాటు నిరంతరాయంగా పూర్తి చేసి ఉంటే ఇక్కట్లన్నీ తీరేవని, కానీ ఆ ప్రాజెక్టును గోదావరి వరదల్లో ముంచేసి నాశనం చేశారని మండిపడ్డారు. ప్రస్తుతం తమ ప్రభుత్వం తిరిగి పోలవరాన్ని గాడిలో పెట్టిందని, వచ్చే ఏడాది గోదావరి పుష్కరాల నాటికి ప్రాజెక్ట్‌ను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని స్పష్టం చేశారు.అలాగే, 1995లో వెలిగొండ ప్రాజెక్ట్‌కు చంద్రబాబు శంకుస్థాపన చేశారని... ఇప్పుడు ప్రాజెక్ట్‌ను ఆయనే పూర్తి చేసి, జాతికి అంకితం చేయబోతున్నారని చెప్పారు. గతంలో తొండలు కూడా గుడ్లు పెట్టని రాతి నేలల్లో వెలిగొండను నిర్మించామని, పుష్కర ఎత్తిపోతల పథకం ద్వారా గోదావరి జలాలు త్వరలోనే ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని తాకబోతున్నాయని వెల్లడించారు.

# ఐఏఎస్ అధికారి కుమార్తె నిశ్చితార్థానికి హాజరైన మంత్రి నారా లోకేశ్..



సీనియర్ ఐఏఎస్ అధికారి, ఏపీ రిజిస్ట్రేషన్లు, స్టాంపుల శాఖ కమిషనర్ భట్టు అంబేద్కర్ కుమార్తె నిశ్చితార్థ వేడుక మంగళగిరిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ హాజరయ్యారు. ఆయనతో పాటు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఎంపీ శ్రీభరత్ కూడా పాల్గొన్నారు.మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన ఈ వేడుకలో మంత్రులు సందడి చేశారు. కాబోయే దంపతులు జెహారిక, రాహుల్ దీప్‌లను మంత్రి లోకేశ్, ఇతర నేతలు ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వారికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కుటుంబ సభ్యులతో కాసేపు ముచ్చటించి, నూతన జంటకు ఉజ్వల భవిష్యత్తు ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

# సంక్లిష్టమైన ఛాతీ వ్యాధుల శస్త్రచికిత్సలో 'మినిమల్లీ ఇన్వాసివ్ థొరాసిక్ సర్జరీ'

## డాక్టర్ సి. రోహన్ రెడ్డి

**హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి భాస్కర్ హన్మకొండ**

సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ హైదరాబాద్, ఇండియా ఊపిరితిత్తులు, అన్నవాహిక, ఛాతీ మధ్య భాగం, దయాఫ్రమ, ఛాతీ గోడకు వచ్చే వ్యాధులను గుర్తించి చికిత్స చేయడానికి సోమాజిగూడ యశోద హాస్పిటల్స్ అత్యాధునిక విధానాలను ఉపయోగిస్తోంది. యశోద హాస్పిటల్స్ థొరాసిక్ సర్జన్ డాక్టర్ రోహన్ రెడ్డి సి మాట్లాడుతూ గత పదేళ్లలో ఛాతీ సర్జరీల్లో ఎన్నో మార్పులు వచ్చాయి. ఈరోజుల్లో చిన్న కోతతో లేదా రోబోట్ సహాయంతో ఆపరేషన్లు చేస్తున్నాం. దీనివల్ల సంక్లిష్టమైన సమస్యలకు కూడా శరీరానికి పెద్దగా ఇబ్బంది కలగకుండా, కచ్చితంగా చికిత్స చేయగలుగుతున్నాం అని చెప్పారు. "వ్యాధిని ముందుగానే గుర్తించడం, ఆధునిక సర్జరీ నైపుణ్యాలు మరియు అన్ని విభాగాల వైద్యులు కలిసి క్యాన్సర్కు వైద్యం చేయడం వల్ల పేషేంట్లకు అత్యుత్తమ చికిత్స అందుతోంది. వారు త్వరగా కోలుకొని సాధారణ జీవితం గడపగలుగుతున్నారు. ప్రతి పేషేంట్ కు వారి ఆరోగ్య పరిస్థితికి తగ్గట్టుగా, ఆధునిక టెక్నాలజీని ఉపయోగిస్తూనే, ప్రేమతో కూడిన వైద్యం అందించడమే మా లక్ష్యం" అని ఆయన వివరించారు. అధునాతన ఆపరేషన్ థియేటర్లు, హై-డెఫినిషన్ ఇమేజింగ్ సిస్టమ్స్, రోబోటిక్ సర్జికల్ ప్లాట్ఫారము, థొరాసిక్ సర్జన్లు, పల్మోనాలజిస్టు, ఆంకాలజిస్టు, రేడియాలజిస్టు, అనస్థీషియాలజిస్టు, క్రిటికల్ కేర్ నిపుణులతో కూడిన మల్టీడిసిప్లినరీ బృందం మద్దతుతో, యశోద హాస్పిటల్స్ అనేక రకాల థొరాసిక్ (ఛాతీ) సమస్యలకు సమగ్రమైన చికిత్సను అందిస్తోంది. ప్రారంభ దశలో ఉన్న ఊపిరితిత్తుల క్యాన్సర్లు, అన్నవాహిక వ్యాధుల నుండి ప్రాణాపాయం లేని ఛాతీ కణితులు, సంక్లిష్టమైన ఛాతీ ఎమర్జెన్సీల వరకు, హాస్పిటల్ ఎవిడెన్స్-బేస్డ్, మినిమల్లీ ఇన్వాసివ్ సర్జికల్ సేవలను నిరంతరం విస్తరిస్తోంది, పేషేంట్లు మెరుగైన భద్రత, సౌకర్యంతో మంచి ఫలితాలను సాధించడంలో సహాయపడుతుంది. అడ్వాన్స్డ్ థొరాసిక్ సర్జరీలతో పాటు, యశోద హాస్పిటల్స్ అడ్వాన్స్డ్ ఇంటర్ స్టిషియల్ లంగ్ డిసీజ్, క్రానిక్ అబ్జెక్టివ్ పల్మనరీ డిసీజ్, పల్మనరీ ఫైబ్రోసిస్, పల్మనరీ హైపర్టెన్షన్ వంటి ఎండ్-స్టేజ్ ఊపిరితిత్తుల వ్యాధులతో బాధపడుతున్న పేషేంట్లకు సమగ్రమైన ఊపిరితిత్తుల మార్పిడి సేవలను కూడా అందిస్తోంది. ప్రత్యేకమైన మల్టీడిసిప్లినరీ ట్రాన్స్ ప్లాంట్ బృందం, అధునాతన క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయాలు, ట్రాన్స్ ప్లాంట్ తర్వాత సమగ్రమైన రిహాబిలిటేషన్ మద్దతుతో, ఊపిరితిత్తుల మార్పిడి అవసరమైన పేషేంట్ల దీర్ఘకాలిక జీవన ప్రమాణాలను మెరుగుపరచడంపై దృష్టి సారించి పూర్తి స్థాయి సంరక్షణను అందిస్తుంది. యశోద గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ గత మూడు దశాబ్దాలుగా వైవిధ్యమైన వైద్య అవసరాలు కలిగిన ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలను అందిస్తోంది.




సమర్థవంతమైన నాయకత్వం, బలమైన యాజమాన్యం కింద, యశోద గ్రూప్ అత్యున్నత ప్రమాణాలతో కూడిన వైద్య చికిత్సను అందించే 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా ఎదిగింది. పేషెంట్ల అవసరాలకు అనుగుణంగా, అరుదైన మరియు క్లిష్టమైన ప్రక్రియల కోసం సైతం విప్లవాత్మక సాంకేతికతను ఉపయోగిస్తూ, యశోద గ్రూప్ ప్రతి వైద్య విభాగంలోనూ అత్యాధునిక రోగనిర్ధారణ, చికిత్సా సేవలను అందిస్తోంది. హైదరాబాద్ లోని యశోద హాస్పిటల్స్కు సోమాజిగూడ, సికింద్రాబాద్, మలక్పేట్ మరియు హైటెక్ సిటీలలో 4 స్వతంత్ర ఆసుపత్రులు ఉన్నాయి, వీటిలో మొత్తం 4000 బెడ్ల సామర్థ్యం ఉంది. నాణ్యత, అద్భుతమైన సేవలు మరియు పేషెంట్ల పట్ల సానుభూతిని నిరంతరం కొనసాగిస్తూ, యశోద గ్రూప్ ప్రపంచ స్థాయి ఆరోగ్య సేవలను తక్కువ ధరలకే అందిస్తోంది. ఇందులో భాగంగానే అత్యాధునిక మినిమల్లీ ఇన్వేసివ్ చికిత్సలను సైతం సామాన్యులకు అందుబాటులోకి తీసుకువస్తోందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్పటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అవంతి కళాశాలలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

## - బ్రహ్మకుమారీస్ సోదరీమణులచే రాఖీ బంధనం

## - నిస్వార్థ సేవలను కొనియాడిన చైర్మన్ ముత్తంశెట్టి శ్రీనివాసరావు

**బర్కత్‌పుర (హైదరాబాద్), ఆగస్టు 27:**

బర్కత్‌పురలోని అవంతి డిగ్రీ & పీజీ కళాశాలలో రక్షాబంధన్ వేడుకలను అత్యంత భక్తిశ్రద్ధలు, ఆనందోత్సాహాల నడుమ గురువారం ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సిస్టర్ సుమలత, సిస్టర్ వసంత విచ్చేశారు. ఈ సందర్భంగా వారు కళాశాల ప్రిన్సిపాల్, హెచ్ఆర్ డైరెక్టర్, యాజమాన్య ప్రతినిధులు మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి రాఖీలు కట్టి, మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం వారు ప్రసంగిస్తూ... రక్షాబంధన్ కేవలం ఒక పండుగ మాత్రమే కాదని, అది రక్షణ, ఆత్మ పవిత్రత మరియు విశ్వ సోదరభావానికి సజీవ ప్రతీక అని వివరించారు.

కళాశాల చైర్మన్, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. సమాజంలో నైతిక విలువలు, శాంతి మరియు ఆధ్యాత్మికతను పెంపొందించడంలో బ్రహ్మకుమారీస్ సంస్థ అందిస్తున్న నిస్వార్థ సేవలను ఆయన విశేషంగా కొనియాడారు. అనంతరం సమాజ శ్రేయస్సుకై ఆధ్యాత్మిక మార్గదర్శనం చేస్తున్న బ్రహ్మకుమారీస్ ప్రతినిధులను




కళాశాల యాజమాన్యం తరఫున ఘనంగా సత్కరించారు.

ఈ వేడుకలతో కళాశాల ప్రాంగణంలో పండుగ వాతావరణంతో పాటు ఆధ్యాత్మిక భావన వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని కాపాడండి

## - కలెక్టరేట్‌ను ముట్టడించిన సీపీయూఎస్ఐడీబీఎస్వీ

## - ఉద్యమకారుల హక్కుల కోసం భారీ ర్యాలీ, ధర్నా






**హనుమకొండ, ఆగస్టు 27:**

తెలంగాణ ఉద్యమంలో నిస్వార్థంగా పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి న్యాయం చేయాలని, వారి త్యాగాలను ప్రభుత్వం గుర్తించాలని డిమాండ్ చేస్తూ ఇండియా సంయుక్త రాష్ట్రాల కమ్యూనిస్టు పార్టీ (సి.పి.యు.ఎస్.ఐ), దళిత బహుజన శ్రామిక విముక్తి (డి.బి.ఎస్.వి) వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ సెంటర్ నుంచి కలెక్టరేట్ వరకు మహా ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ అనంతరం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు 20 డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా రాష్ట ప్రధాన కార్యదర్శి వెంకన్న, జిల్లా కార్యదర్శి గడ్డం శరత్ మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమం కేవలం రాజకీయ ఉద్యమం కాదని, వేలాది మంది యువత, విద్యార్థులు, ఉద్యోగులు, జర్నలిస్టులు, కవులు, కళాకారులు, రైతులు, కార్మికులు చేసిన త్యాగాల ఫలితమే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందన్నారు. అలాంటి ఉద్యమకారులకు నేటికీ సరైన గుర్తింపు లేకపోవడం బాధాకరమని పేర్కొన్నారు.

ప్రభుత్వం వెంటనే ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, గుర్తింపు కార్డులు జారీ చేయాలని, ఉచిత బస్సు-రైలు ప్రయాణం, కుటుంబాలకు ఉచిత విద్య, వైద్యం, 250 గజాల ఇంటి స్థలం, పక్కా ఇల్లు, రూ.10 లక్షల ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. అలాగే ఉద్యమ జర్నలిస్టులకు గౌరవం, ఉద్యమ కవులు, రచయితలు, కళాకారులకు నెలవారీ పెన్షన్, ప్రత్యేక కార్పొరేషన్, ఉద్యమంలో నష్టపోయిన కుటుంబాలకు ప్రభుత్వ ఉద్యోగం, ఉద్యమకారులపై నమోదైన అక్రమ కేసుల ఉపసంహరణ చేపట్టాలని కోరారు.

ఇంకా మారోజు వీరన్న విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయడం, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడం, 145 మంది అమరవీరులకు అధికారిక గుర్తింపు ఇవ్వడం, ప్రతి జిల్లాలో అమరవీరుల స్మృతివనం ఏర్పాటు చేయడం, తెలంగాణ కళాకారులకు సినిమా పరిశ్రమలో అవకాశాలు కల్పించడం, ఉద్యమకారుల ఉపాధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించడం, స్వాతంత్ర్య సమరయోధులకు ఉన్న అన్ని సౌకర్యాలను తెలంగాణ ఉద్యమకారులకు కూడా వర్తింపజేయడం వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.చివరగా "తెలంగాణ కోసం పోరాడిన ప్రతి ఉద్యమకారుడికి గుర్తింపు ప్రతి త్యాగానికి గౌరవం ప్రతి అర్హుడికి న్యాయం" అనే నినాదంతో ఉద్యమాన్ని మరింత విస్తృతం చేస్తామని నాయకులు ప్రకటించారు.ఈ కార్యక్రమంలో సీపీయూఎస్ఐ - డీబీఎస్వీ కమిటీ నాయకులు, ఉద్యమ కారులు తదితరులు పాల్గొన్నారు.